క్లుప్తంగా

సబ్సిడీతో టార్పాలిన్ల పంపిణీ

ఉరవకొండ: మండలంలోని ఇంద్రావతి రైతు భరోసా కేంద్రంలో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ టార్పాలిన్ ధర 2,500 కాగా రైతు రూ.1,250 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ శ్యామల, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్, ప్రసాద్‌రెడ్డి, కిష్టప్ప, సూర్యనారాయణ, ఆశ్వర్థ నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

అశ్వవాహనంపై జంబుకేశ్వరుడి దర్శనం



రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభు జంబుకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు పార్వేటత్సవం, బాణాసంచా వేడుక నిర్వహించారు. శనివారం వసంతోత్సవం, మయూర వాహనోత్సవం, కంకణ విసర్జన కార్యక్రమాలు ఉంటాయని దేవదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి తెలిపారు.

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోండి

కూడేరు: రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందడానికి అర్హత గల రైతులు ఈ 10 నుంచి ఆర్బీకేల్లో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ నవత శుక్రవారం తెలిపారు. రైతు భరోసా వర్తిస్తున్న రైతులు మృతి చెంది ఉంటే వారి నామినీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదే విధంగా రైతు భరోసా పొందే రైతు నుంచి భూమిని కొనుగోలు చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు గ్రామాల్లో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, చికిత్సల గురించి గ్రామీణులకు వైద్యులు రమేష్, రాంకిశోర్, బాలాజీనాయక్ వివరించారు. అలాగే ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశావర్కర్లు పరిశుభ్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు జయమ్మ, రవికుమార్, ఆదిబయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజం నిర్మిద్దాం

బొమ్మనహాళ్: ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దామని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

రాయదుర్గం: పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. పట్టణంలోని బాలికల వసతి గృహాన్ని విప్ సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. విద్యకు పేదరికం అడ్డుకాదని గుర్తుచేశారు. మీ బంగారు భవిష్యత్తును కాపాడే బాధత సీఎం జగన్ మామయ్య తీసుకున్నాడన్నారని, పది తర్వాత అందరూ ఇంటర్‌లో తప్పక చేరాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాతిదూలం లాగుడు పోటీలు

బొమ్మనహాళ్: మండలంలోని దేవగిరి గ్రామంలో సంగమేశ్వరస్వామి రథోత్సవంలో భాగంగా శుక్రవారం రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెళకల్లు ఆంజినేయ వృషభాలు మొదటి బహుమతి రూ. 5 వేలు గెలుచుకోగా సర్పంచ్ ఎంసీహెచ్ రాజ్‌కుమార్ అందజేశారు. హనుమంతరాయ దేవప్ప వృషభాలు రెండో బహుమతి రూ. 3 వేలు గెలుచుకోగా ఎంపీటీసీ హనుమేష్ అందజేశారు. మనోహర, రామయ్య వృషభాలు మూడో బహుమతి రూ. 2 వేలు గెలుచుకోగా శేఖర్, రుద్రయ్య అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



కళ్యాణదుర్గం: శీబావి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్, పార్టీ నాయకులు



రాయదుర్గం: మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండరూరల్: షేక్షానపల్లి తండాలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ఇంటింటికీ వెళ్లి పథకాలపై ఆరా తీసిన మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- 'జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఘనంగా ప్రారంభం

కళ్యాణదుర్గం/శెట్టూరు: మా నమ్మకం నువ్వే జగనన్న..అంటూ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ వద్ద ప్రజలు స్వచ్ఛందంగా సమాధానమిచ్చారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళ్యాణదుర్గం మండలంలోని శీబావి గ్రామంలో స్థానిక నాయకులు, వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో కలసి మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన పథకాలు, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ అందిస్తున్న పథకాల మధ్య తేడాను ప్రజలకు వివరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఇంటింటికీ అతికించారు. తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, గడప గడపకూ మన ప్రభుత్వంలో మాదిరిగానే మరోసారి ప్రజల వద్దకు వస్తూ వారికి అందిన లబ్ధిపై అడిగి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజలకు మంత్రి వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్లు బిక్కి నాగలక్ష్మి, రామచంద్ర, నాయకులు నరేంద్రరెడ్డి, సర్వోత్తం, గోపాల్, సూరప్ప, నాగేంద్ర, పెన్నోబిలేశు, యుగంధర్, తిమ్మయ్య, రామాంజనేయులు, తిప్పయ్య, అబ్దుల్ రెహమాన్, మోహన్‌రెడ్డి, రామలింగప్ప, శ్రీనివాసులు, పోతేష్ పాల్గొన్నారు.

శెట్టూరు మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో 'జగనన్నే మా భవిషత్యత్తు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అలాగే మండలంలోని శెట్టూరు, పెరగుపాళ్యం, లక్ష్మంపల్లి, కనుకూరు, అయ్యగార్లపల్లి, చిన్నంపల్లి, చెర్లోపల్లి, ములకలేడు, యాటకల్లు, ఐదుకల్లు, మాకోడికి, చింర్లపల్లి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, నాయకులు హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, పోస్టు రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

'చంద్రబాబు' మోసాలను నమ్మబోం

రాయదుర్గం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు 'చంద్రబాబు' మోసాలను మేమెలా నమ్ముతాం..? ఆ నాటి జన్మభూమి కమిటీల్లాంటి రాక్షస పాలన కావాలని ఎవరు కోరుకుంటారు..? మా సంక్షేమం, మా బిడ్డల భవిష్యత్తు ఒక్క జగన్ తోనే సాధ్యం, అదే మా నమ్మకం.. అంటూ గడప గడప లోనూ ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుల వద్ద లబ్ధిదారులు పంచుకున్న మాటలివి.. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని 17వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని విప్ కాపు ప్రారంభించారు. గృహసారథులు, వలంటీర్లు, వార్డు సచివాలయ కన్వీనర్లతో కలసి ఇంటింటికీ కెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడా పై కరపత్రం అందజేసి ప్రజా మద్దతు కోరారు. అనంతరం లబ్ధిదారుల ఇష్టపకారం ఫోన్లకు, ఇళ్ల వద్ద స్టిక్కర్లను అతికించే కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ మద్దతు కోరిన వారితో 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. అనంతరం విప్ కాపు మాట్లాడారు.. సీఎం వైఎస్ జగన్ పట్ల ప్రజలకున్న నమ్మకం, విశ్వాసం వెలకట్టలేనిదన్నారు. వారి ప్రేమానురాగాలు చూస్తే మరో 30 ఏళ్ల పాటు సీఎంగా జగన్ ఉంటారన్నారు. టీడీపీ దొంగలు, ఎల్లో మీడియా, దత్త పుత్రుడు కలసి ఎన్ని నాటకాలు ఆడినా ప్రజల నుంచి జగన్‌ను దూరం చేయడం సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, సచివాలయాల కన్వీనర్ బుజ్జి, స్థానిక వార్డు కౌన్సిలర్ మమత, మున్సిపల్ వైస్ చైర్మెన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, గోవిందు, వార్డు ఇన్‌చార్జులు బషీర్, పవన్ పాల్గొన్నారు.



గుమ్మఘట్ట: మాట్లాడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి



కూడేరు: ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ప్రణయ్ రెడ్డి

సీఎం జగన్ వెంటే జనం..

ఉరవకొండ/ఉరవకొండ రూరల్/విడపనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో సచివాలయ కన్వీనర్లతో కలసి ఆయన ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తేడా వివరిస్తు మరోసారి జగనన్న పాలనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే 3వ సచివాలయ పరిధిలోని చౌడేశ్వరీ కాలనీలో ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, కోఆప్షన్ సభ్యులు సలీం, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్‌ల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు, ఉపసర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, వార్డు సభ్యులు వశికేరిమల్లి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా షేక్షానపల్లి తండాలో మాజీ ఎమ్మెల్యే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు. అంతకుముందు ఆయన మండల ప్రజాపరిషత్ నిధులు రూ. 5 లక్షలతో తండాలో నిర్మించనున్న ఆర్‌ఓ ప్లాంట్‌కు ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులుతో కలసి భూమిపూజ నిర్వహించారు. సచివాలయాల రూరల్ కన్వీనర్ తేజోనాథ్, గ్రామ సచివాలయ కన్వీనర్లు శ్రీనివాసులు, సుజాత, వెంకటేషనాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని రాకెట్ల, చిన్నముస్టూరు, మోపిడి గ్రామాల్లో నాయకుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవష్యత్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగన్న, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు, పార్టీ రూరల్ కన్వీనర్ నరసింహులు, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, సచివాలయ కన్వీనర్లు వలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

విడపనకల్లు మండలంలోని విడపనకల్లు, మాళాపురంలో,వి.కొత్తకోట, డొనేకల్లు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్య క్రమాన్ని మాజీ ఎమ్మెల్యే,ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డి, మండల జేఎస్‌సీ కన్వీనర్ భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గృహసారథులు, కన్వీనర్లుతో కలసి ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ పరిపాలనపై ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం భీంరెడ్డి, దేశాయ్ సిద్దార్థ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, విడపనకల్లు సొసైటీ చైర్మన్ శ్రీరాములు, మేకల రామాంజనేయులు, కరకముక్కల సర్పంచు రామాంజనరెడ్డి, హంపయ్య, సురేష్ యాదవ్, రఘురాం, రాజశేఖర్, ప్రకాష్‌గౌడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు.

ఊరూ..వాడా.. జగనన్నే మా భవిష్యత్

గుమ్మఘట్ట/కూడేరు/రాయదుర్గం రూరల్/బొమ్మనహాళ్/బెళుగుప్ప/వజ్రకరూరు/బ్రహ్మసముద్రం/కంబదూరు/కళ్యాణదుర్గం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి సూచించారు. మండలంలోని భూపసముద్రం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జెడ్పీటీసీ మహేష్, మండల కన్వీనర్ మంజునాథ, సర్పంచులు అనిల్, రాజేష్ నాయకులు శ్రీపతి, కట్టేగౌడ, కలుగోడు గోవిందరెడ్డి, గంధవీడి హంపన్న, మల్లేశ్, అంజినేయ పాల్గొన్నారు.

కూడేరు ఎస్సీకాలనీలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి , ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దేవ, సచివాలయాల మండల కన్వీనర్ దేవేంద్ర, సర్పంచ్‌లు రామాంజనేయులు, చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, నాయకులు తుప్పటి హరీష్, రామాంజనేయులు, విజిరెడ్డి, రాజశేఖర్, సర్దార్ వలి, తిమ్మారెడ్డి, ఎర్రనాగప్ప,శంకర్ రెడ్డి, శంకర్ నాయక్,సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం మండలంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ మండలంలోని కల్లుదేవనహళ్లిలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

బెళుగుప్ప మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, జెడ్పీటీసీ మమత, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎంపీటీసీ సురేష్, సర్పంచ్‌లు రత్నమ్మ, ఎండీ పెద్దన్న, శోభాబాయి, సహకార సంఘ డైరెక్టర్ నారాయణస్వామి, బెళుగుప్ప ఉప సర్పంచ్ పాతన్న పాల్గొన్నారు.

వజ్రకరూరు మండల కేంద్రం గ్రామసచివాలయం -2 పరిధిలోని రాజీవ్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్న గౌడ్, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, పాల్గొన్నారు.

కంబదూరు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, ఆకుల గంగప్ప, ఐపార్సుపల్లి వెంకటేశులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం మండలంలోని కుర్లగుండ , తీటకల్లు, యనకల్లు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, పంచాయతీ ఇన్‌చార్జ్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వారులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేలా అందరం కలసికట్టుగా కృషి చేద్దామని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వేంకటరమణుడి ఆలయంలో శుక్రవారం అన్నీ వర్గాలకు చెందిన కుల సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాక్షిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. విప్ మాట్లాడుతూ మే 3 నుంచి 13వ తేది వరకూ నిర్వహించే దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేద్దామన్నారు. 8న కల్యాణోత్సవం, 10న బ్రహ్మరథోత్సవం ఉంటుందన్నారు. అనంతరం కుల సంఘం నాయకులు కొన్ని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటిని పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలని దేవదాయశాఖ అధికారులకు విప్ ఆదేశించారు. వారం తర్వాత మరోసారి అధికారులు, కుల సంఘం నాయకులు, భక్తుల సమక్షంలో సమావేశం నిర్వహిద్దామన్నారు. ఆ రోజు ఎవరెవరూ ఏఏ కార్యక్రమాలు చేపడతారనే విషయం తీర్మానిద్దామన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, ఈఓ నరసింహారెడ్డి, సీఐ యుగంధర్, దేవదాయ శాఖ అధికారి జితేందర్, నాయకుడు పొరాళ్ల శివ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డుల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

ఘనంగా పార్వేట మహోత్సవం



శివపార్వతుల లింగాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు మహేష్

కూడేరు: దక్షిణ భారత దేశంలోని శివాలయాల్లో ఒక్కటిగా ప్రసిద్ధిగాంచిన కూడేరులోని శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. జోడు లింగాలకు అర్చకుడు మహేష్ రుద్రాభిషేకం, క్షీరాభిషేకం చేపట్టి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం కుమ్మరి వారి సంఘం ఆధ్వర్యంలో అశ్వ వాహనంపై శివపార్వతుల ఉత్సవ మూర్తులను ఉంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామంలో నుంచి సంగమేశ్వర స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.పార్వేట మహోత్సంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద స్వీట్లు, గాజులు, బొమ్మలు, ఇతర వస్తువుల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. కార్యక్రమంలో ఈఓ బి.బాబు, ఎస్ఐ సత్యనారాయణ. ఆలయ జీర్ణోద్ధారణ , సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబూ.. వాపును చూసి బలం అనుకోవద్దు..!

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు వ్యవహారశైలి రోజు రోజుకూ దిగజారిపోతోందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆరోపించారు. పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యావద్, వలీబాషా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. విప్ కాపు మాట్లాడుతూ ఇటీవల 21 స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే 17 చోట్ల వైఎస్సార్‌సీపీ జయకేతనం ఎగురవేసిందన్నారు. కేవలం నాలుగు చోట్ల.. అదీ రెండో ప్రాధాన్యత ఓటుతో నెగ్గి బలం అన్నట్టు చంద్రబాబు, పచ్చ బ్యాచ్ నేటికీ ప్రచారం చేసుకోవడం చూస్తే ఎంతలా దిగజారిపోయారో అర్థం చేసుకోవాలన్నారు. 2019 తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ టీడీపీ ఘోర పరాభావం మూటగట్టుకుందని, 2024 ఎన్నికల్లోనూ ప్రజా తీర్పు దానికి రెట్టింపుగా ఉండబోతుందన్నారు. నిన్ను, నీ పచ్చ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు అపద్దాల్లో అధినేతను మించిపోయాడన్నారు. అధికారంలో ఉన్ననాళ్లు దోపిడీకే పెద్దపీట వేసి ఇప్పుడు నీతులు మాట్లాడితే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం, తనపై అనవసరమైన ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న తో పార్టీలో జోష్ పెరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

పప్పుశనగ కొనుగోలు కేంద్రం పరిశీలన



పప్పుశనగ విత్తన కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: విడపనకల్లులో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పప్పుశనగ కేంద్రాన్ని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దళారులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పంటకూ మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకున్న పాపాన లేదన్నారు. మద్దతు ధర బాగుందా? తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా? అని కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో ఆయన ఆరా తీశారు. ముఖ్యమంత్రి మేలును మరువలేమని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేఎస్‌సీ కన్వీనర్ భరత్‌రెడ్డి, నాయకులు దేశాయ్ సిద్దార్థ, సుంకన్న, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా వీరమాస్తమ్మ రథోత్సవం



శెట్టూరు: తిప్పనపల్లిలోని రథోత్సవంలో పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్



బొమ్మనహాళ్: రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

శెట్టూరు: మండలంలోని తిప్పనపల్లిలో వీరమాస్తమ్మ రథోత్సవం శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. త్రి ఉషశ్రీచరణ్ హాజరై పూజలు చేపట్టారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. శనివారం ఉట్లమానోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్ గంగన్న, సచివాలయ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, నాయకులు హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, పోస్టు రామకృష్ణ, మల్లికార్జున, చాకలి సిద్దప్ప, లింగమయ్య, దొడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామి రథోత్సవం

బొమ్మనహాళ్: మండలంలోని శింగానహళ్లిలో శుక్రవారం సాయంత్రం సంగమేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, సతీమణి కాపు భారతితో కలిసి రథాన్ని లాగి ప్రారంభించారు. సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటాక్షిపతిరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, సింగేపల్లి శివసాయిబాబ, అంజనేయులు, దేవన్న, తిప్పేస్వామి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



బెళుగుప్ప: తగ్గుపర్తి చర్చిలో ప్రార్థనలు చేయిస్తున్న పాస్టర్



రాయదుర్గంటౌన్: సెయింట్‌మేరీ చర్చి ఎదుట సిలువ మోస్తున్న పాస్టర్



కంబదూరు: గుడ్ ఫ్రైడే సందేశమిస్తున్న పాస్టర్ జేమ్స్



ఉరవకొండ: సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరిస్తున్న పాస్టర్లు



బెళుగుప్ప: ఆవులదట్ల చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కళ్యాణదుర్గం: సీఎండ్ఐజీఎం చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్ డీఎస్ పాల్

రాయదుర్గంటౌన్/రూరల్/ఉరవకొండ/బెళుగుప్ప/కంబదూరు/కళ్యాణదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని క్రైస్తవులు గుడ్ ఫ్రైడే(శుభ శుక్రవారం)ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రపంచ మానవాళి రక్షణ కోసం మరణించిన ఏసు ప్రభువు శిలువ కాబడిన సందేశాన్ని చర్చిల్లో పాస్టర్లు భక్తులకు వివరించారు. చర్చిల్లో శుభ శుక్రవారం ఆరాధన కార్యక్రమాలను క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కొత్త దుస్తులు ధరించి వృద్ధులు, చిన్నారులు, మహిళలు హాజరై బైబిల్ పఠనము, ప్రత్యేకమైన పాటలను ఆలపించారు. ప్రతి ఒక్కరు ప్రేమ గుణాన్ని అలవరుచుకుని ఏసు బోధించిన ప్రేమమార్గంలో పయనించి జీవితానికి సార్ధకత చేకూర్చుకోవాలని పాస్టర్లు పిలుపునిచ్చారు. అనంతరం చర్చిల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.